# నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి



- వినాయక నిమజ్జనంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పీఎంఆర్

**సదాశివపేట. సెప్టెంబర్ 5 (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలోని గురు నగర్ కాలనీలో తమ కాలనీవాసులు ఏర్పాటు చేసినటువంటి పీఎంఆర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంకాలం ఆ గణనాథుని పురవీధుల గుండా డబ్బు సప్పులతో, కోలాటాలతో ఊరేగింపు నిర్వహించి చివరకు ఊబచెరువు వినాయక సాగర్ వద్ద తమ వినాయకున్ని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ శనివారం జరిగేటటువంటి పెద్ద వినాయకుల నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో తొందరగా నిర్వహించాలని, వినాయక మండపందారులు తమ తమ వినాయకులను తొందరగా గాంధీ చౌక్ వద్దకు తీసుకురావాలని పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గంట శివన్న, చింటూ, యాదన్న, కనిగిరి శంకర్ గౌడ్, మిత్రులు నర్సింలు, విష్ణు, శ్రీను, సూరి, యాదగిరి, తాలేల్మ రాము, రాగం అనిల్, గుణాకర్, ప్రవీణ్, ఆనంద్, అఖిల్, మనోజ్, పి. ప్రవీణ్, బిట్టు యాదవ్, పరమేష్ మరియు మహిళలు, చిన్నారులు మొదలగువారు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర



**గుమ్మడిదల, సెప్టెంబర్ 5 (సిరి న్యూస్) :** అంగరంగ వైభవంగా గణేష్ మహారాజ్ నిమజ్జనం శోభాయాత్ర వేడుకలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలతో పాటు బొంతపల్లి, దోమడుగు, అన్నారం, కానుకుంట, మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాలలో తొమ్మిది రోజుల పాటు విశిష్ట పూజలను అందుకున్న గణేష్ మహారాజ్ నిమజ్జనం సందర్భంగా మండపాల నుండి బయలుదేరిన శోభాయాత్ర గ్రామాలలో పట్టణాలలో ఊరేగింపుగా బయలుదేరి గంగమ్మ ఒడికి చేరేందుకు వివిధ రూపాలలో కొలువైన గణనాథుని శోభాయాత్రను చూసేందుకు పట్టణ ప్రజలు, గ్రామ ప్రజలు బారులు తీశారు. గణనాథులను చూసేందుకు వచ్చిన భక్తులకు పలువురు పులిహోర ప్రసాదాలను పంచిపెట్టారు. గణేష్ మహారాజ్ శోభాయాత్రలో పలువురు చిన్నారులు భక్తులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య చిన్న పెద్ద తేడా లేకుండా డాన్స్ చేశారు. గణేష్ మహారాజ్ శోభాయాత్ర చూసేందుకు భారీగా తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బలగాలతోఎలాంటి అవాంఛనీయ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు. స్థానికంగా గల చెరువులలో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు.

## జైభజరంగ్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో అన్నదాన

- ఆలయ కమిటీ అధ్యక్షులు శివ



**సదాశివపేట. సెప్టెంబర్ 5 (సిరి న్యూస్) :** జై భజరంగ్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నవరాత్రులలో భాగంగా శుక్రవారం నాడు గాంధీ చౌక్ హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షులు టరాడి శివ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాదా వితరణ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, దబ్లిగుంది రవి, చంద్రకాంత్, వినోద్, అశోక్, సాయిరాం, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరనిలోటు

- ఎల్లయ్య పార్థివ దేహానికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, సెప్టెంబర్ 5 (సిరి న్యూస్) :** కార్మిక నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎల్లయ్య మరణ వార్త తెలిసిన వెంటనే... అమీన్పూర్ మున్సిపల్ పరిధి లోని కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలో గల ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. బిహెచ్ఎల్ తో పాటు వివిధ పరిశ్రమల్లో కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం తుదికంటూ పోరాడిన మహోన్నత నాయకుడు ఎల్లయ్య అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో పటాన్ చెరు నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, మండలి మాజీ స్పీకర్ భూపాల్ రెడ్డి, తదితరులు కూడా ఉన్నారు.



## లోపలి కోట హనుమాన్ మందిరంలో అన్నదానం

- ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్



**సదాశివపేట. సెప్టెంబర్ 5 (సిరి న్యూస్) :** లోపలి కోట హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించమన్నారు. అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు అత్యధికంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ,మునిపల్లి విశ్వనాథం, గున్నాల సత్యం, బిట్ల ప్రేమ్ కుమార్, పంతులు చంద్రశేఖర్, శ్రీనివాస్ పంతులు, గాజుల అశోక్, శ్రీరాం శ్రీనివాస్, మునిపల్లి విశ్వనాథం,నాగారం నర్సింలు, పోల సిద్ధిరాములు, పొన్న మారుతి, నాగారం శివ, బాలరాజు, గుజ్జరి శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తార కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ ప్రవీణ బాధ్యతలు



**సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 5 (సిరి న్యూస్) :** సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ .ప్రవీణ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. డాక్టర్ ప్రవీణ గతంలో తారా ప్రభుత్వ కళాశాల ఎఫ్.ఎ.సి ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించి తారా ప్రభుత్వ కళాశాలకు న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ రావడానికి కృషిచేసి, గత సంవత్సరం జరిగిన సాధారణ బదిలీలలో పటాన్చెరువు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి వెళ్లడం జరిగింది. ప్రస్తుతం పటాన్చెరువు లోని ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి పదోన్నతి ద్వారా తారా ప్రభుత్వ కళాశాలకు ప్రిన్సిపల్ గా రావడం జరిగింది. డాక్టర్ ప్రవీణ గారు తారా కళాశాల ప్రిన్సిపాల్ గా రావడము పట్ల అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేయడమే కాకుండా భవిష్యత్తులో తారా కళాశాల ఉన్నత స్థాయికి చేరడానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఎఫ్ఎసి ప్రిన్సిపల్ గా ఉన్నప్పుడు తారా కళాశాల ఉన్నత స్థాయికి చేరడానికి డాక్టర్ ప్రవీణ కృషి మరువలేనిదని తెలిపినారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచేలా కృషిచేయాలి



**పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 5 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట నారాయణఖేడ్ ప్రాంతంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందేలా కృషి చేయాలనీ నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పెద్ద శంకరంపేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్ కు సూచించారు.. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ చందర్ రావును మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పేట మండల పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్ లు శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు నారాయణఖేడ్ నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిచేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.. గ్రామీణ స్థాయిలో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని వారికి సూచించారు..